నేటి సామాన్యుడు

తెలుగు దినపత్రిక

THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్ :- తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 27 | వెల : 2 | పేజీలు : 2 | 27- జనవరి - 2026

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి : బాల్క సుమన్

నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ సత్తాను చాటాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. సోమవారం క్యాతన్ పల్లిలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సుమన్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన మంద వేణుగోపాల్,అకిరెడ్డి రాంబాబు లతో పాటు పలువురికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పల్లె భూమేష్,రాజా రమేష్,పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్,ఆత్మకూరి మహేందర్,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎనిమిది లీటర్ల గుడుంబా స్వాధీనం

నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : ద్విచక్ర వాహనంపై గుడుంబా సరఫరా చేస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై శ్రీధర్ తెలిపారు. సోమవారం అబ్రహం నగర్ ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో సిబ్బందికి అనుమానస్పదంగా కనిపించిన పులిమడుగు గ్రామానికి చెందిన భూక్యా రవి వద్ద ఎనిమిది లీటర్ల గుడుంబా (150) ప్యాకెట్లు లభించాయన్నారు. గుడుంబా ప్యాకెట్లతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబులు జంగు,శ్రీనివాస్,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పాటిమెట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థి సంఘం విద్యార్థిని సౌండ్ సిస్టం మైక్ సెట్ అందచేత

నేటి సామాన్యుడు (మోత్కూర్) 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మోత్కూర్ మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిరియాల దామోదర్ అధ్యక్షతన సోమవారం రోజున జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ను బాగా చదువుకొని గ్రామానికి పాఠశాల కు పేరు తేవాలని ఆకాంక్షించారుఅదేవిధంగా పాఠశాల అభివృద్ధి లో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నర్మద దంపతులు 40 వేల రూపాయల విలువచేసే సౌండ్ సిస్టం మైక్ సెట్ బాక్సులు ఉన్నతపాఠశాలకు ప్రధానం చేశారు.విద్యార్థుల సంఖ్య పెంచడానికి అన్నివిధాల సహకరిస్తానని అన్నారు. గ్రామ సీనియర్ సిటిజన్ విశ్రాంత ఉపాధ్యాయులు వసం శాంతి కుమార్ ప్రాదమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ప్రవీణ్ ఏ ఏ పీ సి చైర్మన్ కుర్మేటి అనిత ఉప సర్పంచ్ దండెబోయిన సత్తయ్య స్కౌవ్ సంస్థ ప్రతినిధి కురిమేటి యాదయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుమాతృదేవోభవ సంస్థ అధ్యక్షుడు పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం విద్యార్థులుతల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

గీత కార్మికులకు వృత్తి పెన్షన్ 5000 రూపాయలు ఇవ్వాలి

నేటి సామాన్యుడు (మోత్కూర్) మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని గీత పారిశ్రామిక సంఘం ఆవరణలో గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య పాల్గొని గీత కార్మికులకు వృత్తి వెన్సన్ 5000 రూపాయలు ఇవ్వాలని ఈ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా బిల్లులు అందజేయాలని గీత కార్మికుల కుటుంబంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే బ్యాంకు ద్వారా లోన్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బీసు సత్తయ్య గీత పని వారలసంఘం మండల అధ్యక్షులు బత్తిని శ్రీను అలాగే గీత పని వారల సంఘం జిల్లా నాయకులు అన్నెపువెంకట్ అలాగే గీత పని వారల సంఘం నాయకులు మండల పట్టణ నాయకులు బీసు యాదగిరి మల్లె బోయిన నరేందర్ బైరుబిక్షం దబ్బె టి రమేష్ మొదెల యాకు బుర్ర ఉప్పలయ్య బుర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి రూ.లక్ష పదివేల సాయం

నేటి సామాన్యుడు (మోత్కూర్) మోత్కూర్ కు చెందిన వెల్డింగ్ దుకాణం నడుపుకొని జీవనం సాగించే ఇందిరాల బాలరాజు 20 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు చిన్నారు లైన ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక వెల్డింగ్ వర్క్ ట్రాక్టర్ మెకానిక్ ఆటోమొబై ల్ ఓనర్స్ అసోసియేషన్ వారుఆయన స్నేహితులు రూ. 1,10,233 సాయాన్ని సోమవారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో బాధిత కుటుంబానికి అందజేసినట్లు ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి ముప్ప మల్లారెడ్డి కార్య దర్శి తిరుమల్ రెడ్డి కోశాధికారి ఏ శోభన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ లింగాల జైపాల్ రెడ్డిబద్దం నాగార్జున రెడ్డి టీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడు

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం

నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగానికి లోబడి ఉండాలని

ఆర్కేపీ పట్టణ ఎస్సై శ్రీధర్ సూచించారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మున్సిపల్,పోలీస్ స్టేషన్ లలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు,రాజ్యాంగ వేత్తలకు జోహార్లు అర్పించారు. అలాగే పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక గద్దె రాగడి భవన నిర్మాణ తాపీ సంఘం అధ్యక్షుడు గుర్రం మధు, ప్రధాన కార్యదర్శి రెంటం రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేటలోని శాస్త్ర ది న్యూ ఏజ్ స్కూల్?లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నేటి సామాన్యుడు సూర్యాపేట :శాస్త్ర ది న్యూ ఏజ్ స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ మైనం చంద్ర శేఖర్, జాతీయ జెండాను ఆవిష్కరించి, పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బాగా చదువుకుని, ప్రపంచంలోనే నంబర్ 1గా భారతదేశం స్థానాన్ని నిలుపుకోవడానికి కృషి చేయాలని సూచించారు పిల్లలు వివిధ స్కిట్?లు మరియు నృత్యాలను ప్రదర్శించారు. వాటిలో, ఆపరేషన్ సిందూర్ నృత్యం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మా పాఠశాల చీజజ అభ్యర్థుల మార్చ్ పాస్ట్ మరియు పిరమిడ్ ప్రదర్శనలు అత్యంత ఆకట్టుకున్నాయి మరియు భారీ ప్రశంసలను పొందాయి.ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపాల్ షేక్ జహంగీర్, సురేందర్ ,మరియు అందరు ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

నేటి సామాన్యుడు సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఈరోజు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇన్?చార్జి మేకల సతీష్ రెడ్డి హాజరై, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఏవి రావు, చరణ్ తేజ్, సైదులు, రవి, రాపాని శ్రీనివాస్, నాగు నాయక్, రవి భాష, కొండయ్య, దండు మధు, కోనేటి రవికుమార్, కళ్యాణ్ చక్రవర్తి, మందడి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నేటి సామాన్యుడు. నాగారం: నాగారం మండల కేంద్రంలోని బి ఆర్ స్ పార్టీ కార్యాలయంలో ఈరోజు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగని అంబయ్య, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి,దోమల బాలమల్లు,మాజీ సర్పంచ్ లు సుధాకర్, మరియు జంపాల రాజు, ఈరేటి అంజయ్య,మల్లేష్,నరేష్,యాదగిరి, మాణికుమార్, అశోక్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

బి ఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నేటి సామాన్యుడు. నాగారం: నాగారం మండల కేంద్రంలోని బి ఆర్ స్ పార్టీ కార్యాలయంలో ఈరోజు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగని అంబయ్య, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి,దోమల బాలమల్లు,మాజీ సర్పంచ్ లు సుధాకర్, మరియు జంపాల రాజు, ఈరేటి అంజయ్య,మల్లేష్,నరేష్,యాదగిరి, మాణికుమార్, అశోక్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు